April 2017 ఏప్రిల్ 2017

*Rights without duties make anarchy Duties without rights make slavery*
- Francis Bacon

# విజిలెంట్

A Monthly Journal of SBISUHC

*Eternal Vigilance is the price of liberty* - Jawaharlal Nehru

## నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన నాయకత్వమే మన యూనియన్ బలం

కా॥ వి.వి.యస్.ఆర్. శర్మ




**మా**ర్చి 11వ తేది 2017న హైదరాబాద్, నారాయణగూడలోని హోటల్ తాజ్‌మహల్‌లో హైదరాబాద్ మాడ్యూల్-2 స్థానిక కార్యదర్శుల సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మన యూనియన్ ప్రియతమ ప్రధాన కార్యదర్శి, ఫెడరేషన్ అధ్యక్షులు కా॥ వి.వి.యస్.ఆర్. శర్మ, గౌరవ అతిథిగా మన యూనియన్ అధ్యక్షులు కా॥ ఎన్. రాధాకృష్ణన్ మరియు హెడ్ క్వార్టర్స్, హైదరాబాద్ 1&2 మాడ్యూల్ సెంట్రల్ కమిటీ సభ్యులు హజరయ్యారు. ఈ సమావేశానికి హైదరాబాద్ మాడ్యూల్-2 వైస్ ప్రెసిడెంట్ కా॥ వేణుగోపాల్ అధ్యక్షత వహించగా, హైదరాబాద్ మాడ్యూల్-2 డి.జి.యస్. కా॥ జనార్ధనాచారి సారధ్యంలో ఆద్యంతం ఉల్లాసభరితంగా సాగింది.

మన యూనియన్ ప్రెసిడెంట్ కా॥ రాధాకృష్ణన్ మాట్లాడుతూ స్థానిక కార్యదర్శులను యూనియన్‌కి వెన్నుదన్నుగా అభివర్ణించారు. మన యూనియన్ ఇంత పటిష్టంగా, బలీయమైన శక్తిగా సభ్యుల ప్రయోజనాల కోసం అహర్నిశలు పాటుపడటానికి ముఖ్య కారకులు స్థానిక కార్యదర్శులు అని, వారు సభ్యుల హక్కుల కోసం నిరంతరం యూనియన్‌కి జవసత్వాలు అందిస్తున్నారు అని తెలియచేశారు.

ఈ సందర్భంగా ఆయన అసోసియేట్ బ్యాంకుల విలీనాల గురించి ప్రస్తావిస్తూ 5 అసోసియేట్ బ్యాంకులు మరియు భారతీయ మహిళాబ్యాంకు మన బ్యాంకులో త్వరలో అనగా 01.04.2017న విలీనమవుతాయని, ఆ బ్యాంకుల సిబ్బందికి విలీనాల తరువాత లభించబోయే ప్రయోజనాలు, సౌకర్యాల మీద చాలా సందేహాలు, అపోహలు ఉన్నాయని తెలుపుతూ ముఖ్యంగా మన సర్కిల్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ విలీనమవుతున్న పరిస్థితులలో వారి సిబ్బందికి కలిగిన సందేహాలను నివృత్తి చేయవలసిన ఆవశ్యకత మన యూనియన్ సభ్యుల మీద చాలా ఉందని తెలిపారు. అలాగే యూనియన్‌లోనికి కొత్త సభ్యుల రాకతో సభ్యత్వం పెరుగుతుందని అందరూ ఐక్యంగా ఉండి అప్రమత్తతతో మన హక్కులు కాపాడుకోవాలని ఉద్బోధించారు.

మన యూనియన్ ప్రియతమ ప్రధాన కార్యదర్శి కా॥ వి.వి.యస్.ఆర్.శర్మ స్థానిక కార్యదర్శులను ఉద్దేశించిన తన ప్రసంగంలో సమావేశం ఏర్పాట్లు, ఇంతమంది సభ్యులు హాజరు కావడం చూస్తుంటే మన యూనియన్ భవిష్యత్తులో మరింత బలోపేతం కావడం తథ్యం అని తెలియచేస్తూ తన సంతోషాన్ని వెలిబుచ్చారు.



**అహంకారం దుఃఖానికి, ఆత్మజ్ఞానం సుఖానికి హేతువు.**

తదుపరి ప్రధాన కార్యదర్శి బ్యాంకుల విలీనాల గురించి ప్రస్తావిస్తూ, ఈ విలీనాలు మనకేమి క్రొత్తకాదని, ఇది వరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్ విలీనం అయ్యాయని తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర యూనియన్ NCBEకి అనుబంధంగా ఉండేదని అందువలన మన ఫెడరేషన్ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి మనకు వచ్చే అన్ని బెనిఫిట్లను స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర సిబ్బందికి కూడ అందేటట్లు తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్ యూనియన్ వేరే యూనియన్‌కి అనుబంధంగా ఉన్నా మన ఫెడరేషన్ మనకు ఉన్న బెనిఫిట్స్ అన్నీ ఆ బ్యాంకు సిబ్బందికి కూడ వర్తించేటట్లు చేసి ఎటువంటి భేదభావం లేకుండా వారిని మనం యూనియన్‌లోకి సాదరంగా ఆహ్వానించి సభ్యులుగా చేర్చుకోవటం జరిగిందని తెలియచేశారు.

ప్రస్తుతం స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ సిబ్బంది విలీనాల తరువాత మనం వారిని 2వ శ్రేణి ఉద్యోగులుగా పరిగణిస్తామని భేదభావం చూపిస్తామన్న అపోహ వారిలో కల్పించడానికి ప్రయత్నం జరుగుతోందని, కాని ఇంతకుముందు జరిగిన విలీనాలలో సిబ్బందికి అసౌకర్యం కలగకుండా ఫెడరేషన్ ఎటువంటి చర్యలు చేపట్టిందో ఇప్పుడు కూడా ఆ రకంగానే చర్యలు తీసుకుంటుంది అని అన్నారు. ఈ కారణంగా ఎస్‌బిహెచ్ సిబ్బంది అభద్రతా భావాన్ని ఏర్పరచుకోవలసిన ఆవశ్యకత లేదని పునరుద్ఘాటించారు.

మన యూనియన్ ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా లేదని, మనది నాన్ పోలిటికల్ యూనియన్ అని, యూనియన్ సభ్యులే యూనియన్ నాయకత్వానికి అర్హులని, బ్యాంకు నుండి పదవీ విరమణ చేసినవాళ్ళు నాయకత్వంలో ఉండరని తెలిపారు.

మన యూనియన్‌కు పటిష్టమైన నాయకత్వం ఉందని, నాయకులందరూ నియమ నిబద్ధతతో వ్యవహరిస్తారని సభ్యుల సమస్యలపై తక్షణమే స్పందించి వాటిని వీలైనంత తక్కువ సమయంలో పరిష్కరించడానికి జరిగేలా కృషి చేస్తారని తెలుపుతూ, ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని క్రొత్తగా వచ్చే వారికి మన యూనియన్ గురించి తెలియ చేయవలసిన బాధ్యత మన సభ్యులపైన, ముఖ్యంగా స్థానిక కార్యదర్శులపైన ఉందని తెలిపారు. ఈ విలీనాలపై కార్పొరేట్ సెంటర్‌లో యాజమాన్యంతో సమావేశం జరిగిందని, ఈ సమావేశంలో ఫెడరేషన్ అధ్యక్షునిగా మన ప్రధాన కార్యదర్శి మరియు ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కా॥ సంజీవ్ బంద్లీష్ పాల్గొని చర్చించడం జరిగిందని తెలిపారు. అలాగే అసోసియేట్ బ్యాంకులో దీర్ఘకాలంగా పాక్షిక వేతనాలతో (Part-time wages) పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగులందరిని ఈ విలీనం తరువాత పూర్తి సాయి ఉద్యోగులుగా (Full Time employees) అయ్యేలా ఫెడరేషన్ యాజమాన్యంతో మాట్లాడుతోందని సభ్యుల హర్షద్వానాల మధ్య తెలిపారు.

చివరగా మన సభ్యులు విలీనాల మీద అసోసియేట్ బ్యాంకు సిబ్బందికి వచ్చే సందేహాలను సమర్ధవంతంగా నివృత్తి చేయాలనే ముఖ్య ఉద్దేశంతోనే సభను ఏర్పాటు చేసారని, సభ్యులు అప్రమత్తతో మెలిగి విలీనాలు జరిగిన తర్వాత క్రొత్తగా వచ్చిన సిబ్బందికి సహకరిస్తూ వారిని మన యూనియన్ సభ్యులుగా చేయడంలో అందరి సహకారం కావాలని కా॥ శర్మ కోరారు.

ఈ కార్యక్రమంలో Head Quarters Vice President కా॥ రవీంద్రనాధ్, డిజిఎస్ కా॥ శ్రీనివాస శర్మ, హైదరాబాద్ మాడ్యూల్1 వైస్ ప్రెసిడెంట్ కా॥ రాధేశ్యామ్, డిజిఎస్ కా॥ శ్రీరామ్, ఎజిఎస్ కా॥ సంజయ్‌సింగ్ చౌహాన్, హైదరాబాద్ మాడ్యూల్2, వైస్ ప్రెసిడెంట్ కా॥ వేణుగోపాల్, డిజిఎస్ కా॥ జనార్ధనాచారి, ఎజిఎస్, కా॥ మల్లిఖార్జునరెడ్డి మరియు ట్రెజరర్ కా॥ శాండిల్య సభ్యులనుద్దేశించి ప్రసంగించి వారికి తమ శుభాకాంక్షలు అందించారు.

## VIGILANT - CARTOON



# బ్యాంకుల విలీనాలు – యూనియన్ ప్రాధాన్యతలు



హైదరాబాద్ AO-1 పరిధిలోని లోకల్ సెక్రటరీలు మరియు యాక్టివిస్టుల సమావేశం 15.03.2017న నారాయణగూడ తాజ్ హోటల్‌లో జరిగింది. AO-1 బ్రాంచీలన్నిటి నుండి పెద్ద సంఖ్యలో లోకల్ సెక్రటరీలు హాజరైన ఈ సమావేశానికి AO-1 వైస్ ప్రెసిడెంట్ కా॥ యం. రాధేశ్యాం అధ్యక్షత వహించారు. వారు సమావేశం ప్రాధాన్యతను తెలియజేస్తూ, అసోసియేట్ బ్యాంకుల విలీనం నేపధ్యంలో మన యూనియన్‌ను మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు ఇక్కడ హాజరైన వారందరూ సుశిక్షితులైన సైనికుల్లాగా పనిచేయాలని కోరారు.

ముఖ్య అతిథిగా హాజరైన SBISUHC ప్రధాన కార్యదర్శి, AISBISF అధ్యక్షులు కా॥ వి.వి.యస్.ఆర్. శర్మ తమ ప్రసంగం ద్వారా దిశానిర్దేశం చేశారు. అసోసియేట్ బ్యాంకుల విలీనం పై భారత ప్రభుత్వం, ఫిబ్రవరి 22వ తేదీన గెజిట్‌ను విడుదల చేసిందని. మెర్జర్లు ఇంకా ముందుగానే జరగాల్సి ఉన్నప్పటికీ డిమానిటైజేషన్ కారణం వల్ల కొంత ఆలస్యమయ్యిందని, ఏప్రిల్ 1, 2017 నుండి ఉమ్మడి కార్యకలాపాలు ప్రారంభమవుతాయని తెలియజేశారు. అదే విధంగా సర్కిల్ విభజన కూడ ముందుకొస్తున్నందున, రాబోయే రోజుల్లో హైదరాబాద్ సర్కిల్‌లో సభ్యత్వ నమోదుపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఇప్పటికే మన సభ్యులు, నాయకులు ఆ పని ప్రారంభించారని అసోసియేట్ బ్యాంకులలో పనిచేస్తున్న యూనియన్ మన సభ్యత్వ నమోదును అడ్డుకోవటంకోసం అనేక వ్యూహాలు అమలు చేస్తున్నదని అన్నారు. గతంలో కూడ రెండు అసోసియేట్ బ్యాంకులు (SBSP, SB OF INDORE) విలీనం అయ్యాయని, అప్పుడు కూడ వారి ప్రవర్తన ఇదే విధంగా వుందన్నారు. NCBEలో చేరవద్దంటూ వాట్సప్ మెసేజ్‌లు కూడ పంపిస్తున్నారని, మనం వారి యొక్క ప్రతికూల అంశాలపై సభ్యులను చైతన్యపరచాలన్నారు.

వారి యూనియన్లలో రిటైరైన తర్వాత కూడ నాయకులుగా కొనసాగుతారని, నాన్ పొలిటికల్ క్యారెక్టర్, ఆరోగ్యకర ధోరణే మన యూనియన్ యొక్క బలమని తెలియజేశారు. వారి నాయకులు సభ్యులకు అందుబాటులో ఉండరని, సభ్యుల సమస్యలను మేనేజ్‌మెంట్‌తో చర్చించటానికి సరైన మెకానిజం కూడ వారివద్ద లేదన్నారు. అందువల్లనే తమ ప్రాంతాలకు ట్రాన్స్‌ఫర్‌కోసం 15 సం॥ నుండి ఎదురుచూస్తున్న సభ్యులు కూడ ఉన్నారని, ఈ వాస్తవ పరిస్థితులను వివరించాలని చెపుతూ, స్టేట్ బ్యాంక్ యాజమాన్యంతో చర్చలలో పాల్గొనే అర్హత వున్న ఒకే ఒక్క యూనియన్ AISBISF అనే విషయాన్ని కూడ వారికి తెలియచేయాలన్నారు.

ఇటువంటి కీలక సమయంలో కొన్ని కర్తవ్యాలను, కార్యాచరణను కూడ ప్రధాన కార్యదర్శి మన ముందు ఉంచారు. ఇప్పటి వరకు ఉన్న సమాచారం, ఫీడ్‌బ్యాక్ ననుసరించి అసోసియేట్ బ్యాంక్‌లోని అత్యధిక ఉద్యోగులు SBISUHCలో చేరటానికి ఉత్సాహం చూపిస్తున్నారని, అందువల్ల ప్రతి ఒక్కరు చొరవచేసి సాధ్యమైనంత ఎక్కువ మందిని సభ్యులుగా నమోదు చేయాలన్నారు. దీనికోసం డి.జి.యస్‌ల నుండి లోకల్ సెక్రటరీల వరకు అన్ని స్థాయిల్లోని నాయకత్వం పాల్గొనాలని పిలుపునిచ్చారు. అదే విధంగా రీజనల్ సెక్రటరీలు, లోకల్ సెక్రటరీలతో నిరంతరం టచ్‌లో ఉండాలని, ప్రస్తుతం మన మొట్ట మొదటి ప్రాధాన్యత సభ్యత్వమేనని, మిగిలినవన్నీ సెకండరీ అని తెలిపారు. ఈ లక్ష్యాన్ని చేరటంలో



అవసరమైతే మనకు తెలిసిన అసోసియేట్ బ్యాంక్ ఎంప్లాయిస్ ద్వారా ఎస్‌బిహెచ్ ఉద్యోగస్తులను కలవాలని, ఈ క్రమంలో వారికి (ఎస్‌బిహెచ్ మరియు ఇతర అనుబంధ బ్యాంకులు) ఉన్న సందేహాలను, అనుమానాలను నివృత్తి చేయాలన్నారు.

అలాగే కెరీర్ ప్రోగ్రెషన్ గురించి ఉన్న అనుమానాలను కూడ క్లియర్ చేయాలని, మన యూనియన్‌లో చేరటం వల్ల సభ్యుల హక్కులు, ప్రయోజనాలు కాపాడబడతాయనే నమ్మకాన్ని, విశ్వాసాన్ని వారికి కలిగించాలన్నారు. దీనితోపాటు తమకు 50వేల సభ్యత్వం వస్తుందని ఇతర యూనియన్ ఏ విధంగా తప్పుద్రోవ పట్టించటానికి ప్రయత్నిస్తోందనే విషయాన్ని కూడ వారి దృష్టికి తీసుకురావాలన్నారు.

SBISUHCఅధ్యక్షులు కా॥ రాధాకృష్ణన్ బ్యాంకుల విలీనం వల్ల అనుబంధ బ్యాంకుల సభ్యులలో గతంలో కొన్ని అనుమానాలు ఉన్నప్పటికీ ప్రస్తుతం చాలవరకు క్లారిటీ వస్తోందన్నారు. రెండవ శ్రేణి పౌరులుగా చూస్తారనే అంశాన్ని ప్రస్తావిస్తూ SBISUHC సభ్యులెవరినైనా ఆదరంగా అక్కున చేర్చుకుంటుందనీ, సమస్యలలో అండగా ఉండటమే కాకుండా సభ్యులను చైతన్యపరచి నాయకత్వ స్థానాలు ఇచ్చి ప్రోత్సహించిన ఘనతకూడ ఉందన్నారు. దానికి తానే ప్రత్యక్ష సాక్ష్యమని సభికుల హర్షధ్వానాల మధ్య తెలియజేశారు.

కా॥ వి.వి.యస్.ఆర్. శర్మగారి ప్రసంగానికన్నా ముందు వివిధ బ్రాంచీల లోకల్ సెక్రటరీలు ఎస్‌బిహెచ్ బ్రాంచీలలో తమకు వచ్చిన సానుకూల స్పందనను, మన యూనియన్‌లో చేరాలని వాళ్ళు చూపిస్తున్న ఉత్సాహాన్ని తమ అనుభవాలను అందరితో పంచుకున్నారు.

AO-1 డిజియస్ కా॥ శ్రీరాం మాట్లాడుతూ సభ్యులు, నాయకులు అందరం సమిష్టిగా టీం వర్క్ చేసి మన యూనియన్ ప్రతిష్టను పెంచాలని పిలుపునిచ్చారు. AO-2 డిజియస్ కా॥ జనార్ధనాచారిగారు కూడ అనుబంధ బ్యాంకుల ఉద్యోగులలో ఉన్న ఉత్సాహాన్ని మనం సభ్యత్వంలోకి మార్చుకునే రీతిలో మన కృషి ఉండాలని, ఇప్పటికే అనేక బ్రాంచీలలో ఆ పని మొదలైందన్నారు.

సభప్రారంభంలో AO-1 రీజనల్ సెక్రటరీ కా॥ ప్రసాద్ నాయకులను వేదిక మీదకు ఆహ్వానించగా, మరో రీజనల్ సెక్రటరీ కా॥ సత్తిరెడ్డి వందన సమర్పణ చేశారు.

## విరాళాలు

| పేరు | బ్రాంచి | విరాళం |
|---|---|---|
| పి. భాస్కరరావు | అవనిగడ్డ | 5,116/- |
| ఎస్. సరళకుమారి | చిత్తూరు | 5,116/- |
| ఎమ్. రవికుమార్ | కడప | 2,222/- |

**యూనియన్‌పై అభిమానంతో విరాళాలనందించిన ఈ కామ్రేడ్లందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.**

## FASCINATING FACTS

- More than 10,00,000 Earths could fit inside the Sun
- It takes 1,100 watts to power a toaster
- There are exactly 1,048,576 bytes in 1 megabyte
- All hurricanes form over the sea and can last up to 10 days
- Chalk is made from tiny plankton fossils
- 80% of the world's rose species come from Asia
- Every living thing on the Earth contains carbon
- The Pacific Ocean is the world's largest
- Onions are part of the lily family
- During World War II, Americans tried to train bats to drop bombs
- Ants never sleep. Also they don't have lungs.
- A group of owls is called a parliament.
- Apple and pear seeds contain arsenic, which may be deadly to dogs.
- Tigers have striped skin as well as their fur.
- Hippos can run faster than humans.
- A moth has no stomach.
- An elephant can smell water up to 3 miles away.
- If you cut off a snail's eye, it will grow a new one.
- General Sherman, a gaint sequoia, isthe largest tree (by volume) in the world, standing 275 feet (83.3m) tall with 52,000 cubic feet of wood (1,486.6m).
- In one day, one large tree can lift up to 100 gallons of water out of the ground and discharge it into the air.
- Dendrochronology is the dating and study of annual rings in trees.

**శరీరంతో ఆత్మకేర్పడే సంబంధమే "జన్మ".**

## HEALTH COLUMN

### Over Use of Social Media May Result in Gradual Brain Imbalance

Ever taken moment to wonder the amount of time you could be spending on the social media? Well, it's time you do. The urge to check the notifications, or just surfing the newsfeed of Facebook, Twitter and Instagram may be taking abnormal amounts of your daily routine. This compulsive and problematic overuse of social media could be an invitation to a brain imbalance. As per the new study published in the Journal of Management Information Systems, higher rate of use of Social Networking sites can lead to an imbalance between two cognitive-behavioural systems in the human brain.Humans have two different mechanisms in their brain that influence their decision-making, with the help of this dual system perspective, an established theory in psychology and neuroscience, researchers were led to their set of conclusions linking abnormal use of social networking sites and cognitive imbalance.

"System one is automatic and reactive, quickly triggered, often subconsciously, in reaction to stimulus such as a sight of or notifications from social media. System two is a reflective, reasoning system that moves more slowly, regulates cognitions, including the ones generated by system 1, and controls behaviour. The second system can help individuals control impulses and behaviours that are not in their best interest."

They analyzed the problematic Facebook data usage of 341 undergraduate college students from a large North American university who use the much popular social networking site-Facebook. They studied the cognitive behaviour of students across one semester and then followed up with each student the next year for tracking their academic performance. They took into accord their grade point average of both semesters, and the cumulative average. Students indulging in higher and problematic levels of Facebook use , had a strong cognitive-emotional preoccupation (system one) and a weak cognitive-behavioral control (system two), thereby creating an imbalance.

The findings further showed alarming dependence of students on the social media with 76 percent of respondents using Facebook in class, while 40 percent reported using Facebook while driving. 63 percent reported using Facebook, while talking face-to-face with others and 65 percent reported using Facebook at work instead of working.

Study's co-author said, "The clear and strong effect of problematic social media use on an academic performance was astounding. A slight increase in problematic social media use translates into significant grade loss, and this declined performance is persistent -- it remained one year after our initial study."

The problematic use of Facebook was negatively affecting students' academic performance, more than seven percent of students' differences in their GPAs was attributed to their degree of high use of social media.

"Unfortunately, these problematic behaviors in using entertaining IT systems, such as social media and video games, are very common nowadays with an increasing pattern. In some cases, these behaviors have resulted in grave consequences for the users, for instance the news that came out last year regarding the problematic uses of the Pokemon GO game where players were involved in accidents or being mugged, because they were carried away by the game. Therefore, there was a need for a research model that can explain why these behaviors emerge and how they can be mitigated, which is portrayed by our work quite well."

The importance of limiting the social media use, adding that next set of steps in this field of research would include broader research by expanding the study into other contexts, such as video games, texting and other social media.

## WOW-WOMAN OF WONDER

**Chhavi Rajawat,an MBA ; India's Youngest Sarpanch from Rajasthan inspires all.**



There was a sense of disbelief among ministers and ambassadors from diverse nations when the chairperson of the 11th Info-Poverty World Conference held at the United Nations introduced the jeans-clad Chhavi Rajawat as head of a village in India.

For, from a distance one could easily mistake Rajawat, an articulate, computer-savvy woman, for a frontline model or at least a Bollywood actress. But she is sarpanch of Soda village, 60 kilometres from Jaipur, in backward Rajasthan and the changing face of growing dynamic rural India.

30-year-old Rajawat, India's youngest and the only MBA to become a village head -- the position mostly occupied by elders, quit her senior management position with Bharti-Tele Ventures of Airtel Group to serve her beloved villagers as sarpanch.

Among those few faces who lead our society by example, Chhavi Rajawat, the sarpanch of Soda village in Rajasthan is a woman who has indeed made a difference. With an excellent academic background including a management degree, Rajawat worked for leading companies but left it all to serve her village. Giving up a promising corporate career, she chose to go back to her ancestral village and run for the election of village sarpanch.

After finishing her MBA from Pune, Chhavi Rajawat like any other youngster joined the corporate world. She worked with companies such as Times of India, Carlson Group of Hotels and Airtel. However, a high salary and designation did not hold her back from shifting base to the remote, under-developed Soda village in Rajasthan. She wanted to bring change at the grass root level.

The denim-clad lady of urban Indian was heartily welcomed at a village where women still veiled their faces in ghoonghat.

Soda had not seen any development since her grandfather, a retired brigadier, had served as the sarpanch some two decades ago. The villagers wanted Rajawat to take up the post and she was unanimously elected to become the youngest sarpanch with an MBA degree in the country in March 2010. Since then, she has worked towards bringing better sanitation, roads, 24-hours electricity and regular water supply to the village. Even before the Swach Baharat Abhiyan had kicked off, out of the total 900 houses at Soda, toilets had been constructed in 800." She has also facilitated the construction of more than 40 roads in the village.

It wasn't easy for her to achieve all this as she isn't affiliated to any political party. When she planned an IT centre in Soda, some local people who were eyeing that land allegedly attacked her. "When I was attacked twice by the unsocial elements who were unhappy by my kind of transparent governance, the police officials did not act on my complaints. As I suffered a fracture, doctors at the local government hospitals refused to issue a medico-legal report (MLR)," she told a leading national daily, while alleging that people at various levels connived with those who wanted to encroach land.

The support of her parents and villagers has helped her to continue doing good work and she has her eyes set on a brighter future for rural India. "If India continues to make progress at the same pace as it has for the past since independence, it just won't be good enough. We'll be failing people who dream about having water, electricity, toilets, schools and jobs. I am convinced we can do it differently and do it faster," she had said in an interview to a news channel. She is still serving as the sarpanch.

Determined to bring about a faster and sustainable growth in the society, the young sarpanch believes that a technology-driven system can be used to the advantage of common people in curbing corruption and maintaining transparency.

**More power to you, Sarpanch!**

**K. Shravya Rav,** Vigilant Committee Member

## CENTRE'S RIGHT HAND TAKES AWAY WHAT LEFT GIVES PSBS

**Public sector banks' dividend, tax payout exceed the recap money received**

Public sector banks' experience of recapitalisation by the government reflects a classic illustration of the saying 'the left hand gives, the right hand takes away'.

That's because the government has taken away more by way of dividend and taxes from PSBs than it has given through recapitalisation.

A report by the economic research department of the State Bank of India noted that during the period FY06-FY17, the cumulative capital infusion into PSBs was ₹1.29 lakh crore, but the dividend payout (at 20 per cent) by PSBs was about ₹75,000 crore and the cumulative income tax paid about ₹1.50 lakh crore.

"The government has estimated capital requirement (excluding internal generated profit) for the next four years (till FY19) at about ₹1,80,000 crore. However, the present requirement has increased due to deteriorating asset quality of the banks," the report titled 'Ecoflash" said.

In view of the scarcity of funds for capital infusion, the government has asked banks to explore other alternatives to raise capital, it noted.

**Alternative measures**

The measures suggested include sale of non-core assets, higher retained earnings, monetisation of real estate assets, raising capital from the market subject to limits, issuance of shares with Differential Voting Rights, and capital conservation through internal mechanism.

On cross-country capital infusion in banks, the report said that according to the limited information in the public domain, China had injected $127 billion into the banking system during 2004-07, while the US Fed injected $2.27 trillion following the 2008 crisis.

In contrast, India injected only $17 billion.

According to Ecoflash, empirical evidence suggests there are definite scale economies in banking when recapitalisation is introduced.

A study by Timotej Homar, on European banks between 2000 and 2013, indicated that banks that received sufficiently large recapitalisation increase lending, raised additional funding and cleaned up their balance sheets.

In contrast, banks that receive small recapitalisation relative to their capital shortfall reduced lending, shrunk their risk weighted assets and suffered a drop in deposits and interbank borrowing.

Banks may be moving closer to the end of the deteriorating asset quality cycle, the report said.

Referring to a 2014 study of 100 banking crises by economists Kenneth Rogoff and Carmen Reinhart, which notes that the median is about 6.5 years to resolve the crisis, the report said that if this applied to India, and if 2011-2012 is taken as the starting point, "the good news may start trickling in... from 2018."

"However, if we... tackle the (asset) resolution problem quickly and decisively, we can hasten the process to 2017 itself."

*Courtesy :* **Business Line**

## BANK UPDATES

- New department to monitor banks violating rules : RBI will be setting up an "enforcement department" to monitor banks that violate regulations. The department will start operations from April 1st 2017. RBI opines that regulation, surveillance and enforcement are three important facets of financial sector oversight mechanism. Regulations determine the frame work in which financial entities function so that prudence, transparency and comparability are ensured on one hand and customer interests are protected on the other. Currently, in RBI there is a clear demarcation of the regulatory and surveillance function, which is not the case with enforcement.
- The penalty on premature withdrawals of Domestic Retail Term Deposits w.e.f. 1st April 2017 will be as under :

a) For amounts upto Rs. 5.00 lacs will be 0.50% (all tenors).

b) For amounts above Rs. 5.00 lacs but below Rs. 1 Crore, will be 1% (all tenors).

c) There is no discretion for reduction / waiver of penalty for premature withdrawal. Refer : e-circular 1600 dt. 09-03-2017.

## e-CIRCULARS ISSUED DURING MARCH - 2017

E-COMMERCE AND M-COMMERCE POLICY : REVISED POLICY AFTER REVIEW BY ECCB
NBG/NBG-INB-INB/14/2016 - 17 DATED 2/3/2017

NATIONAL AUTOMATED CLEARING HOUSE (NACH) MERGER OF STATE BANK ASSOCIATES WITH STATE BANK OF INDIA
NBG/BOD-BO/116/2016 - 17 DATED 2/3/2017

LEARNING INITIATIVES: CERTIFICATION OF TRAINING COURSES : ITIL FOUNDATION LEVEL CERTIFICATION COURSE: REIMBURSEMENT OF COST OF COURSEWARE , EXAMINATION FEES & PAYMENT OF HONORARIUM TO GENERAL CADRE
CDO/STU-COURSES/15/2016 - 17 DATED 3/3/2017

EXAMINATION OF STAFF ACCOUNTABILITY
CCO/CPPD-ADV/154/2016 - 17 DATED 6/3/2017

PERSONAL BANKING ADVANCES EDUCATION LOAN REVISED APPLICATION-CUM-APPRAISAL FORM (03/17)
NBG/PBU/PL-EDUCATION/90/2016 - 17 DATED 6/3/2017

DOMESTIC RETAIL TERM DEPOSITS REVISION IN PENALTY ON PREMATURE WITHDRAWALS WITH EFFECT FROM 01ST APRIL 2017
CFO/IT-ALM-ALM/11/2016 - 17 DATED 9/3/2017

STAFF: OFFICERS SMART COMPENSATION PACKAGE (SCP)
CDO/P&HRD-PM/98/2016 - 17 DATED 14/3/2017

STAFF: OFFICERS WORK FROM HOME POLICY
CDO/P&HRD-PM/100/2016 - 17 DATED 16/3/2017

PROJECT - HRMS:ROLL OUT OF NEW SERVICE: AUTOMATION OF PAYMENT OF HONORARIUM ON COMPLETION OF APPROVED CERTIFICATE COURSES
CDO/STU-COURSES/16/2016 - 17 DATED 20/3/2017

TDS DEDUCTION AND REMITTANCE TO THE GOVERNMENT
CFO/FRT-TAX/14/2016 - 17 DATED 21/3/2017

MERGER OF ASSOCIATE BANKS WITH STATE BANK OF INDIA INSTRUCTIONS ON ACCOUNTING PROCESS POST MERGER ON ISSUE/PAYMENT/CANCELLATION OF DRAFTS/INTER OFFICE INSTRUMENT/ IOI - BANKER'S CHEQUE / AGCL DRAFTS
IT/GLOBALIT-ITRSNC/34/2016 - 17 DATED 21/3/2017

FINANCIAL YEAR 2016-17 REMITTANCE OF TDS ON SALARIES OF EMPLOYEES UNDER SECTION 192 OF I.T. ACT 1961 TO THE GOVERNMENT ACCOUNT IN THE MONTH OF MARCH, 2017
CDO/P&HRD-PM/101/2016 - 17 DATED 22/3/2017

STAFF: AWARD REVISION OF MONETARY CEILING FOR I. PURCHASE OF BRIEFCASE/ HANDBAG II. REIMBURSEMENT OF ENTERTAINMENT EXPENSES
CDO/P&HRD-IR/102/2016 - 17 DATED 24/3/2017

MERGER OF ASSOCIATE BANKS (ABS) AND BHARATIYA MAHILA BANK (BMB): TREATMENT OF INTEREST RATES ON COMMERCIAL ADVANCES AND ADVANCE RELATED SERVICE CHARGES (INLAND):
CCO/CPPD-INT/160/2016 - 17 DATED 29/3/2017

CREATION AND REORGANISATION OF CIRCLES/ NETWORKS/ ADMINISTRATIVE OFFICES / REGIONAL BUSINESS OFFICES CONSEQUENT UPON ACQUISITION OF FIVE ASSOCIATE BANKS AND BHARATIYA MAHILA BANK LTD
CDO/ORG-ACQ/6/2016 - 17 DATED 31/3/2017

GOLD LOANS: AGRI GOLD LOAN AND PBBU GOLD LOAN MARKET VALUE AND ADVANCE VALUE OF GOLD EFFECTIVE FROM 01/04/2017
NBG/PBBU-PMD-PMD/28/2016 - 17 DATED 31/3/2017

ACQUISITION OF ASSOCIATE BANKS (ABS) BY SBI GAZETTE NOTIFICATION DATED 22ND FEBRUARY 2017: SOP ON CENTRAL GOVT. BUSINESS: REPORTING/SETTLEMENT OF ABS TRANSACTIONS: POST-MERGER
NBG/GAD-GBU/39/2016 - 17 DATED 31/3/2017

AADHAAR SEEDING IN MULTIPLE BANK ACCOUNTS REVISED APPLICATION FORMAT
RABG/RB-AC-AC/24/2016 - 17 DATED 31/3/2017

MARGINAL COST OF FUNDS BASED LENDING RATES (MCLR), BASE RATE AND SBAR , WITH EFFECT FROM 01.04.2017
CCO/CPPD-BASE RATE/161/2016 - 17 DATED 31/3/2017

## కామ్రేడ్ వై. తారక్‌నాథ్ మెమోరియల్ స్కాలర్‌షిప్పులు

మన ప్రియతమ దివంగతనేత కామ్రేడ్ వై.తారక్‌నాథ్ జ్ఞాపకార్థం ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రభుత్వ బోర్డులచే నిర్వహించబడిన ఎస్.ఎస్.సి. మరియు ఇంటర్ (ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం) వార్షిక పరీక్షలలో 90%కు మించి మార్కులు పొందిన వారికి రూ.1,116/– చొప్పున, 85% నుంచి 90% వరకు మార్కులు పొందిన వారికి రూ.555/– చొప్పున మన సభ్యుల పిల్లలకు ప్రతి సంవత్సరము మన యూనియన్ స్కాలర్‌షిప్పులను అందచేస్తోంది. ఈ సందర్భంగా సభ్యులు తమ పిల్లల మార్చి/ఏప్రిల్, 2017 సంవత్సరపు పరీక్షల మార్కుల జాబితాలను (Improvement మార్కులు ఆమోదించబడవు), వారి ఫోటోను (వెనుకవైపున వారి పేరువ్రాసి) లోకల్ సెక్రటరీల ద్వారా జూన్ 30, 2017లోపు చేరేలా యూనియన్ హెడ్ క్వార్టర్స్, హైదరాబాద్‌కు పంపగలరు.

**Members may send their suggestions / contributions to the Editor, Vigilant either by post to Union Office or through e-mail ID : sbisuhc.vigilant@gmail.com**

Editor, Printed & Published by : V.V.S.R. SARMA, General Secretary, SBISUHC, C/o. SBI Buildings, Bank Street, Hyderabad-500 095.
Printed at : Mallikarjuna Press, Hyderabad - 500 029.